764) సాళంగం / ఆహిరి

ప॥ చరమార్థమందు నీవు చాటితివిగాన । ఇరవిది నమ్మితి నాకెదురెందు లేదు ॥

చ॥ పతికి జనవరైనప్రాణధారిలెంకలకు । తతి నేమిసేసినాను తప్పులేదు ।
సతతము హరి నీశరణాగతుడ నాకు గాన । అతిపాపము సేసిన అది నాకు లేదు ॥

చ॥ పొరుచు నగరి డాగు పసుర మెవ్వరిచేని- ।పైరు మేసినా నందు బందె లేదు ।
సారె నీముద్రలు మోచి సంసారవిషయాల । యేరీతి బొరలినా యెగ్గె లేదు ॥

చ॥ ధర్మాన గొనితెచ్చినదాసులకు వూర వెట్టి- । అర్మిలి జేయగ బని అంతలేదు ।
నిర్మల శ్రీవేంకటేశ నీకరుణగలనాకు । కర్మలోపమైనాను కడమే లేదు ॥